# సింగపూర్ ప్రతినిధి ఏయూ సందర్శన

సిరిపురం, న్యూస్‌టుడే: సింగపూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (సిమ్) డైరెక్టర్ అసెల్మ్ చు గురువారం ఏయూని సందర్శించారు. ఆయన ఏయూ రెక్టార్ ఆచార్య ఇ.ఎ. నారాయణ, రిజిస్ట్రార్ ఆచార్య ఉమామహేశ్వరరావుతో సమావేశమయ్యారు. ఏయూ మేనేజ్‌మెంట్, ఎంబీఏ కోర్సుల నిర్వహణపై ప్రాథమికంగా చర్చించారు. సంయుక్తంగా కోర్సుల నిర్వహణ, వర్సిటీలో నూతన భవన నిర్మాణం వంటి పలు అంశాలపై చర్చలు జరిపారు. అసెల్మ్ చు మాట్లాడుతూ ఇప్పటికే సిమ్ సంస్థ అనేక దేశాల విశ్వవిద్యాలయాలతో కలిసి పని చేస్తోందన్నారు. సంయుక్త కోర్సుల నిర్వహణ, అధ్యాపకుల మార్పిడి వంటి అంశాల్లో



అసెల్మ్‌చుని సత్కరిస్తున్న రిజిస్ట్రార్ తదితరులు

ఎంఓయూలు చేసుకున్నట్లు వెల్లడించారు. ఇదే తరహాలో ఆంధ్ర విశ్వవిద్యాలయంతో ఉన్నత విద్యా వ్యాప్తికి సంయుక్తంగా పనిచేయనున్నట్లు వెల్లడించారు. రిజిస్ట్రార్ ఆచార్య ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా ఏయూని అంతర్జాతీయ స్థాయిలో ఉన్నతంగా నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకు అనుగుణంగా విదేశీ విద్యాసంస్థలో ఎంఓయూ చేసుకుంటున్నామన్నారు. అనంతరం అసెల్మ్ చుని రిజిస్ట్రార్ సత్కరించారు. గోవిన్ కేపిటల్ లిమిటెడ్ సీఈఓ జి.ఆనంద్, ఏయూ మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య రత్నం, కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి ఆచార్య మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.